## గుర్రపు స్వారీ, విలు విద్య

## ٢ - بَابُ السَّبْقِ وَالرَّمْيِ

1130. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం: దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) తర్ఫీదు ఇవ్వబడిన గుర్రాలను 'హఫ్‌యా' నుండి 'సనియతుల్‌వదా' వరకు పరుగెత్తించారు. పూర్తిగా తర్ఫీదు కాని గుర్రాలను 'సనియా' నుండి 'బనూ జురైఖ్' మస్జిదు వరకు దౌడు తీయించారు. ఇబ్నె ఉమర్ (రజి) కూడా పరుగు పోటీలో పాల్గొన్నారు . (బుఖారీ, ముస్లిం)

(١١٣٠) عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللّٰهُ تَعَالَى عَنْهُمَا قَالَ: سَابَقَ النَّبِيُّ ﷺ بِالْخَيْلِ الَّتِيْ قَدْ أُضْمِرَتْ، مِنَ الْحَفْيَاءِ، وَكَانَ أَمَدُهَا ثَنِيَّةَ الْوَدَاعِ، وَسَابَقَ بَيْنَ الْخَيْلِ الَّتِيْ لَمْ تُضْمَرْ، مِنَ الثَّنِيَّةِ إِلٰى مَسْجِدِ بَنِي زُرَيْقٍ، وَكَانَ ابْنُ عُمَرَ فِيْمَنْ سَابَقَ. مُتَّفَقٌ عَلَيْهِ.

బుఖారీలో అదనంగా ఇలా వుంది : "హఫ్‌యా నుండి సనియతుల్ వదా వరకు ఐదారు మైళ్ళు ఉంటుంది. బనూ

زَادَ الْبُخَارِيُّ «قَالَ سُفْيَانُ: مِنَ الْحَفْيَاءِ

إِلَىٰ ثَنِيَّةِ الْوَدَاعِ خَمْسَةُ أَمْيَالٍ، أَوْ سِتَّةٌ، وَمِنَ الثَّنِيَّةِ إِلَىٰ مَسْجِدِ بَنِي زُرَيْقٍ مِيلٌ».

జురైఖ్ మస్జిద్ వరకైతే ఒక మైలు దూరం మాత్రమే" అని సుఫ్యాన్ వివరించారు.

**సారాంశం**

దైవమార్గంలో పోరాటం కోసం గుర్రాలకు తర్ఫీదు నివ్వటం, పరుగు పోటీలు పెట్టడం, విలువిద్య విన్యాసాలు నిర్వహించటం, ఈటెల ప్రయోగం వంటివి ధర్మసమ్మతమేనని ఈ హదీసు ద్వారా తెలుస్తోంది. ఆ కాలంలోని యుద్ధాలలో ఈ అంశాలు చాలా కీలకమైనవి. నేటి ఆధునిక యుద్ధ పద్ధతుల్లో చాలా మార్పు వచ్చింది కదా! శతఘ్నులు, టాంకులు, క్షిపణుల ప్రయోగం, యుద్ధ విమాన విన్యాసాలు, గెరిల్లా విధానాలు నేటి యుద్ధాల్లో కీలకాంశాలు.

(١١٣١) وَعَنْهُ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ أَنَّ النَّبِيَّ ﷺ سَابَقَ بَيْنَ الْخَيْلِ، وَفَضَّلَ الْقُرَّحَ فِي الْغَايَةِ. رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ، وَصَحَّحَهُ ابْنُ حِبَّانَ.

**1131. హజ్రత్ ఇబ్నె ఉమర్ (రజి) కథనం:** దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) గుఱ్ఱాల మధ్య పరుగు పోటీలను పెట్టారు. ఈ సందర్భంగా వయసులో, ఊపులో ఉన్న గుర్రాల దూరాన్ని నిర్ధారించటంలో వ్యత్యాసం కనబర్చారు. (దీనిని అహ్మద్, అబూదావూద్‌లు ఉల్లేఖించారు. ఇబ్నె హిబ్బాన్ దీనిని ప్రామాణికమైనదిగా నిర్ధారించారు)

**సారాంశం**

పశువుల శక్తి సామర్థ్యాలను సరిగ్గా అంచనా వేసి, వాటి శక్తికి తగ్గ పని మాత్రమే వాటిచేత చేయించుకోవాలనీ, శక్తికి మించిన భారం మనుషులపైన్నే కాదు, పశువులపై సయితం వేయరాదనీ ఈ హదీసు చెబుతోంది. అందుకే దైవప్రవక్త (సఅసం) గుర్రాల పరుగును నిర్వహించేటప్పుడు ముసలి మరియు బలహీనమైన గుర్రాలను ఒక వరుసలోనూ, బలిష్టమైన, మంచి వయసులో వున్న గుర్రాలను మరొక వరుసలోనూ నిలబెట్టారు.

(١١٣٢) وَعَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: «لَا سَبَقَ

1132. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూహురైరా (రజి) తెలిపారు : "పరుగు పోటీలు కేవలం ఒంటెలు, గుర్రాలకే పరిమితం. గెలుపోటములు కేవలం

**إِلاَّ فِي خُفٍّ، أَوْ نَصْلٍ، أَوْ حَافِرٍ** رواه أَحْمَدُ. وَالثَّلاثَةُ، وَصَحَّحَهُ ابْنُ حِبَّانَ.

విలువిద్యలోనే." (దీనిని అహ్మద్ మరియు ముగ్గురూ ఉల్లేఖించారు. ఇబ్నె హిబ్బాన్ దీనిని ప్రామాణికమైనదిగా ఖరారు చేశారు.)

## సారాంశం

నిర్ణీత బహుమానం లేక పారితోషికంపై పరుగు పోటీలలో పాల్గొనటం సమ్మతమే. అయితే జూదం, బ్రాకెట్టు, నేటి గుర్రపు పందాల తరహాలో ఇచ్చే మొత్తం మాత్రం ధర్మ సమ్మతం కాదు. గుర్రాలను, ఒంటెలను యుద్ధానికై తయారు చేసే ప్రయత్నంలో పోటీలుపెట్టడం, ఆ పోటీలో పాల్గొన్న రౌతులకు ముందుగా నిర్ధారించిన దాని ప్రకారం పారితోషికాలు ఇవ్వటం సమంజసమే. కాని పక్షులు, పావురాలను ఎగురవేసి పందాలు కాయటం, ఎనుబోతుల, పొట్టేళ్ళ మధ్య లడాయి పెట్టడం, కోడిపందాలు కాయటం వంటివి అధర్మంగా పరిగణించబడతాయి.

(١١٣٣) وَعَنْهُ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: «مَنْ أَدْخَلَ فَرَساً بَيْنَ فَرَسَيْنِ، وَهُوَ لاَ يَأْمَنُ أَنْ يَسْبِقَ فَلاَ بَأْسَ بِهِ، فَإِنْ أَمِنَ فَهُوَ قِمَارٌ» رَوَاهُ أَحْمَدُ وَأَبُو دَاوُدَ، وَإِسْنَادُهُ ضَعِيفٌ.

1133. దైవప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం) ప్రవచించారని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలిపారు : "ఎవరయినా రెండు గుర్రాల మధ్య మూడో గుర్రాన్ని తెచ్చిపెడితే, ఆ గుర్రం (మొదటి రెండు గుఱ్ఱాలను) మించిపోతుందన్న నమ్మకం అతనికి లేకుంటే ఫరవా లేదు - కాని ఆ మూడవ గుర్రం ముందుకు దూసుకు పోతుందన్న దృఢ నమ్మకం ఉండి కూడా అతనా పనిచేస్తే అది జూదమవుతుంది." (దీనిని అహ్మద్, అబూదావూద్ ఉల్లేఖించారు. దీని పరంపర బలహీనమైనది)

(١١٣٤) وَعَنْ عُقْبَةَ بْنِ عَامِرٍ رَضِيَ اللَّهُ تَعَالَى عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ، وَهُوَ عَلَى الْمِنْبَرِ، يَقُولُ: ﴿وَأَعِدُّوا لَهُمْ مَا اسْتَطَعْتُمْ مِنْ قُوَّةٍ وَمِنْ رِبَاطِ الْخَيْلِ﴾ الآيَةَ،

1134. హజ్రత్ ఉఖబా బిన్ ఆమిర్ (రజి) కథనం : దైవప్రవక్త (సఅసం) వేదికపై నిలబడి ఇది (ఈ ఆయత్) పఠిస్తుండగా నేను విన్నాను: "మీరు మీ

أَلَا! إِنَّ الْقُوَّةَ الرَّمْيُ، أَلَا! إِنَّ الْقُوَّةَ الرَّمْيُ، أَلَا! إِنَّ الْقُوَّةَ الرَّمْيُ». رَوَاهُ مُسْلِمٌ.

శక్తిమేరకు అత్యధిక బలాన్నీ, కట్టివేసి సిద్ధంగా ఉన్న గుర్రాలను వారిని ఎదుర్కోవటానికి సమాయత్తపరచుకోండి." (అన్ ఫాల్-60). "జాగ్రత్త! అసలు శక్తి విలువిద్యే. జాగ్రత్త! అసలు శక్తి విలువిద్యే." (అని కూడా అన్నారు). (ముస్లిం)

**సారాంశం**

ఈ హదీసు ద్వారా స్పష్టమయ్యే దేమిటంటే శత్రు రాజ్యం నుండి తన ప్రజలను కాపాడుకోవటానికి నిత్యం సిద్ధంగా ఉండాలి. సైనికబలాన్ని, వాహనాలను ఎప్పటికప్పుడు పరీక్షించుకుంటూ, పరిస్థితుల కనుగుణంగా తర్ఫీదునిస్తూ ఉండాలి. కొంగ్రొత్త ప్రయోగాలు చేయాలి. నేటి ఆధునిక యుద్ధ పరిభాషలో వాహనాలంటే విమానాలు, యుద్ధ టాంకులు, లాంఛర్లు, యుద్ధ నౌకలు వస్తాయి. అలాగే విలువిద్య అంటే కేవలం బాణాలే కావు - లక్ష్యాన్ని ఛేదించే తుపాకులు, ఫిరంగులు, క్షిపణుల్లాంటివన్నీ ఈ కోవలోకి వస్తాయి. ఇరుగు పొరుగు రాజ్యాలు సైనిక బలాన్ని, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకుంటూ ఉండగా నిస్సహాయంగా లేక నిర్లిప్తంగా ఉండిపోవటం ఏ జాతికైనా శ్రేయస్కరం కాదని హదీసు భావం. నేటి ఆధునిక ప్రపంచ పటాన్ని వీక్షించిన వారికి ఈ సంగతి ఇట్టే బోధపడుతుంది.